గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు



నృత్యం చేస్తున్న విద్యార్థులు



ఆంధ్రజ్యోతి

రంగారెడ్డి

20

బుధవారం 16 ఆగస్టు 2017

భరతమాత వేషధారణలో విద్యార్థిని



పేదరిక నిర్మూలనే.. ధ్యేయం

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం. ప్రజలకు కనీస భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి రాష్ట్ర ఆదాయంలో సింహ భాగం వెచ్చించాం. ఈ ఆర్థిక సంవత్సరంలో 21శాతం ఆదాయ వృద్ధిరేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచింది. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల కోసం 522 గురుకులాలను ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా వెలుగొందనుంది. కల్తీ విత్తనాలతో రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకుంటున్నాం. కోటి ఎకరాలకు పైగా నీరందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. బతుకమ్మ పండగకు తెల్ల రేషన్‌కార్డు ఉన్న 93లక్షల మందికి చేనేత చీరలను అందివ్వనున్నాం. నాయీ బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించే పథకాన్ని ప్రవేశ పెట్టబోతున్నాం. రజకులకు బట్టలు శుభ్రం చేసేందుకు అధునాతన యంత్రాలను అందించనున్నాం. గుడుంబారహిత జిల్లాగా రూపొందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నాం. రైతు రుణమాఫీ కింద మూడు, నాలుగు విడతల కింద సుమారు 499 కోట్ల రూపాయలను 1,99,672 మంది రైతుల ఖాతాల్లో జమ చేశాం. రానున్న రబీ సీజన్‌లో వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. వెబ్‌ల్యాండ్ ద్వారా పహాణీల్లోని లోపాలను సరిచేసే ప్రక్రియ జిల్లాలో యుద్ధప్రాతిపదికన జరుగుతున్నది.

- డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ



జెండావిష్కరణ అనంతరం ప్రసంగిస్తున్న మహమూద్ అలీ



- ఆదాయంలో సంక్షేమానికి సింహభాగం వెచ్చింపు
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం
- తెలంగాణ ఆదాయంలో 21 శాతం వృద్ధిరేటు
- భవిష్యత్తులో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ
- కోటి ఎకరాలకు నీరందించటమే లక్ష్యం
- 93 లక్షల మందికి బతుకమ్మ చీరలు
- రజకులకు అధునాతన యంత్రాలు
- నాయీ బ్రాహ్మణులకు రూ.లక్ష సాయం
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
- గచ్చిబౌలిలో జాతీయజెండా ఆవిష్కరణ

వివరాలు 20లో



విద్యారంగంలో ఉత్తమ సేవలందించినందుకుగాను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విశ్వనాథ్‌గుప్త స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.

అక్రమాలకు కళ్లెం..

జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్ఠ పరిచేందుకు ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమలు చేసింది. ఈ విధానంతో డీలర్ల అక్రమాలక్ చెక్ పడింది. ఈ యంత్రంతో వినియోగదారులకు వేలిముద్రలు తీసుకొని రేషన్‌సరుకులను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సరుకులు అందుతుండటంతో అక్రమాలకు కళ్లెం పడింది. లబ్ధిదారుడి ఫోన్ నెంబర్‌ను ఈ-పాస్‌కు అనుసంధానం చేయడంతో రేషన్ తీసుకున్న వెంటనే మెసేజ్ వస్తుంది. దీంతో రేషన్ సరుకులు పక్కదారి పట్టడానికి ఆస్కారం లేకుండా పోయింది. ఈ విధానంతో జిల్లాలో రేషన్ 18 శాతం బియ్యం మిగిలిపోతున్నాయి.

- వార్త 19లో





ఉత్తమ పురస్కారాలు

7వ స్వాతంత్ర్య దినోత్సవం గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలు శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు.













ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీపట్నం టౌన్ ఎంబీఆర్ నగర్‌లో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేరళ రాష్ట్రానికి చెందిన శ్రీధర్ బాగులయ్య (50) కొంతకాలంగా కుటుంబ సభ్యులతో ఇక్కడ నివాసముంటూ ఫ్రిజ్ మెకానిక్‌గా పనులు చేస్తున్నాడు. ఇతనికి భార్య, కూతురు ఉంది. భార్య యాచారం మండలం బాలగ్రామ్‌లో టీచర్‌గా పని చేస్తుంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా కుటుంబ కలహాలతో ఇతను ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు బావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వాసం స్వామి తెలిపారు.

బెల్టుషాపులపై పోలీసుల దాడి



పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు, నిందితులు

ఆదిభట్ల: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాపులపై మంగళవారం పోలీసులు దాడి చేసి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి పెద్దఎత్తున మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సీఐ గోవిందరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో దాడులు చేసి తాళ్ల శ్రీదర్(37), పాల కూర్ల భూపతి(45)లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 99 క్వాటర్లు, రెండు ఫుల్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు నిల్.. మద్యం ఫుల్..

షాద్‌నగర్‌అర్బన్: స్వాతంత్ర్య దినోత్సవంన మద్యం, మాంసం విక్రయాలు జరుపరాదని ప్రభుత్వం నిబంధనను పెట్టి, పదే పదే ప్రకటనలు చేస్తున్నా....అవేమి తమకు తెలియదని పట్టణంలోని పలు బెల్టుషాపుల యాజమానులు యద్ధేచ్చగా మద్యం విక్రయాలు జరిపినా....సంబంధిత శాఖ అధికారులు తుతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించారే తప్పా, చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. పట్టణంలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ వద్ద అటు, ఇటు కిరాణ దుకాణాలు, పాస్ట్‌ఫుడ్ సెంటర్లలో మంగళవారం పెద్దఎత్తున మద్యం విక్రయాలు జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవంన మద్యం దుకాణాలు బంద్ ఉండడంతో ఒక రోజు ముందుగానే బెల్టుషాపు యాజమానులు మద్యాన్ని పెద్దఎత్తున కొనుగోలు చేశారు. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో చటాన్‌పల్లి గేట్ బెల్ట్‌షాపులకు నిలయం అనే కథనం ప్రచురితం కావడంతో అప్రమత్తమైన మద్యం షాపు యాజమానులు బెల్టుషాపు నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ, గుర్తు ఉన్న వారికే మద్యం విక్రయించాలని అదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఎకైజ్ అధికారులు తనిఖీలకు వస్తే ముందుగా తెలియపరుస్తామని చెప్పినట్లు సమాచారం. ఏది ఎమైనప్పటికీ పంద్రాగస్టున బెల్ట్‌షాపుల ద్వారా మద్యం విక్రయాలు జోరుగా కొనసాగడంతో ఎక్సైజ్ అధికారుల పనితీరుపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అర్జున అవార్డు గ్రహీత రవికాంత్‌రెడ్డికి పితృవియోగం



పరామర్శిస్తున్న మాజీ హోంమంత్రి పి.సబితాఇందారెడ్డి, నివాళ్లులర్పిస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

కందుకూరు: ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు, అర్జున అవార్డుగ్రహీత రవికాంత్‌రెడ్డికి పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ వెదిరె సీతారాంరెడ్డి (80) సోమవారం రాత్రి మృతి చెందాడు. మండల పరిధిలోని రాచులూరు గ్రామానికి చెందిన సీతారాంరెడ్డి ఏకధాటిగా 30 సంవత్సరాలపాటు సర్పంచ్‌గా సేవలందించాడు. ఐదేళ్లపాటు ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమాడు శ్రీకాంత్‌రెడ్డి, చిన్నకుమారుడు రవికాంత్‌రెడ్డిలు అంతర్జాతీయ స్థాయిలో వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు. చిన్నకుమారుడు రవికాంత్ రెడ్డి అర్జున అవార్డు అందుకున్నాడు. ఇద్దరు కుమార్తెలు శ్రీదేవి, మాధవి అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. తండ్రి మరణ వార్త తెలుసుకున్న మంగళవారం గ్రామానికి చేరుకున్నారు.

అంత్యక్రియలకు హాజరైన ప్రముఖులు

సీతారాంరెడ్డి అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం రాచులూరు గ్రామంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ హోంమంత్రి పి.సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దయాకర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, టీడీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు పేరాల చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, జడ్పీటీసీ జంగారెడ్డి పలువురు హాజరయ్యారు.

అన్ని వర్గాల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యం

● ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి



స్థల కేటాయింపు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి

ఆమనగల్లు: అన్ని కులాల, వర్గాల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు రూపొందించి అమలు చేస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన కులవృత్తుల వారికి గుర్తింపునిచ్చి చేయూతనందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డికి అభినందన, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణకారుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, దేవాలయ నిర్మాణానికి 400 గజాల స్థలం కేటాయింపుకు సంబందించిన పత్రాన్ని ఎమ్మెల్సీ సంఘం నాయకులకు అందజేశారు. అనంతరం ఆయనను స్వర్ణకారుల సంఘం నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చేయూతతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తుపై భరోసా పెరిగిందన్నారు. విపక్షాలు రాష్ట్రం లో ప్రతిది రాజకీయం చేస్తూ అభివృద్ధి నిరోధకంగా మారాయని ఆయన మండిపడ్డారు. ఆమనగల్లు స్వర్ణకారుల సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తన వంతు చేయూతనందిస్తానని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో స్వర్ణ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరం జగదీశ్వరాచారి, సర్పంచ్ గుర్రం కరుణశ్రీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జంగయ్య, స్వర్ణకారుల సంఘం నాయకులు రాము, రాంగాచారి, రవికిరణ్, శ్రీనివాసాచారి, అవినాశ్, తేజబ్రహ్మం, సింహయ్య, రామచంద్రయ్య, రామాచారి, జగదీశ్వరాచారి, శ్రీనివాసాచారి, బ్రహ్మాచారి, కె.ఆచారి, రాజారామ్మూర్తి, టిఆర్ఎస్ నాయకులు తల్లోజు రామకృష్ణ, శివ లింగం, సత్యం, వస్పుల సాయిలు, కేశవులు పాల్గొన్నారు .

ఎయిర్‌పోర్టులో స్వాతంత్ర్య దిన వేడుకలు



జెండాను ఆవిష్కరిస్తున్న సీఈవో కిషోర్

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జీఎంఆర్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో కిషోర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఛీఫ్ ఎయిర్‌పోర్టు సెక్యూరిటీ ఆఫీసర్ (సీఏఎస్ఓ), సీఐఎస్ఎఫ్, విమానాశ్రయం రెస్క్యూ, ఫైర్ ఫైటింగ్, రక్షా సెక్యూరిటీ, డాగ్‌స్క్వాడ్ శాఖలకు చెందిన సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ బాంబ్ డిటెక్షన్, నిర్మూలన బృందం సభ్యులు చేపట్టిన మాక్‌డ్రిల్ పలువురిని ఆకట్టుకుంది.



స్వాతంత్ర్య సమరయోధులు పి. శ్రీరాములు, సంజీవరెడ్డి, కోటేశ్వర్ రావు, నాగిళ్ల గుప్తలను డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, కమిషనర్ సందీప్ శాండిల్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

ఆమనగల్లు: మండల పరిధిలోని సీతారాంనగర్ తండా లో బాణావత్ రమేశ్ అనే రైతుకు చెందిన ఆవు మంగళవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. మృతి చెందిన ఆవు విలువ రూ.60 వేలు ఉంటుందని ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని రైతు కోరారు.



ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నిధులతో అల్లావాడ గ్రామంలో ప్రగతి భవన్‌కు భూమి పూజ చేయడం జరిగిందని అల్లావాడ ఎంపీటీసీ యాలాల కావేరి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అల్లావాడ గ్రామంలో యువత కోసం చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి నిధులతో ప్రగతి భవన్‌కు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లోని యువత కోసం ప్రగతి భవన్ నిర్మాణానికి నిధులు మంజురు చేశారని చెప్పారు. -చేవెళ్ల రూరల్

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం

● పురవీధుల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చేవెళ్ల రూరల్ : నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఎమ్మెల్యే కాలెయాదయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్‌డీవో కార్యాలయంలో ఆర్‌డీవో వెంకటేశ్వర్లు, కోర్టులో న్యాయమూర్తి మోహన్‌రావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాల్‌రాజ్, ఎమ్మెల్యే కాలెయాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డితో కలిసి జెండాను ఎగురు వేసి గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ గోపీరామ్, ఏసీపీ కార్యాలయంపై సీఐ గురువయ్య, వ్యవసాయ కార్యాలయంపై ఏడీఏ దేవ్‌కుమార్, సీడీపీవో కార్యాలయంపై సీడీపీవో కృష్ణవేణి, అగ్నిమాపక శాఖపై ఫైర్ అధికారి భిక్షపతి, ఆసుపత్రిపై డాక్టర్ రాజేందర్, పీఆర్ కార్యాలయంపై డీఈఈ జగన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంపై డీఈఈ రాజేశ్వర్‌రావు, మార్కెట్ కార్యాలయంపై ఛైర్మన్ దేవుని విజయలక్ష్మీ శర్వలింగం, పోలీసుస్టేషన్‌పై సీఐ గురువయ్య, పీఏసీఎస్ కార్యాలయంపై ఛైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, పంచాయతీపై సర్పంచ్ నాగమ్మ, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై అధ్యక్షుడు రామణారెడ్డి, స్త్రీశక్తి భవన్‌లో ఏపీఎం నర్సింహులు, అంబేద్కర్ భవన్‌లో అధ్యక్షుడు అనంతయ్య, ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ఆస్పత్రులు, యువజన సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది.

ఎమ్మెల్యే యాదయ్య, ఎమ్మెల్సి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలిచ్చిన మహనీయుల ఆశయాలను మర్చిపోరాదని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రమేశ్వర్‌రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మాసన్నగారి మాణిక్యరెడ్డి, ఎంపీడీవో రత్నమ్మ, ఎస్సై శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, నాయకులు దేవునిశర్వలింగం, రాఘవేందర్‌రెడ్డి, రాంరెడ్డి, రవీందర్, శాఖాధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



చేవెళ్లలో జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న జడ్జి మోహన్‌కుమార్



తిమ్మరెడ్డిగూడ పంచాయతీ కార్యాలయంపై జాతీయజెండాను ఎగరవేసిన సర్పంచ్ మల్లేష్ తదితరులు

మండల పరిధిలోని 30 గ్రామాల్లో జాతీయ జెండా వందనం కార్యక్రమం కన్నుల పండువగా జరుపుకున్నారు. కమ్మెట గ్రామంలో సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, దామరిగిద్ద గ్రామంలో సర్పంచ్ మధుసూదన్‌గుప్తా, ఇబ్రహీంపల్లిలో సర్పంచ్ జంగారెడ్డి, అంతారంలో సర్పంచ్ వీరేందర్‌రెడ్డి, పామెనలో సర్పంచ్ గోపాల్‌రెడ్డి, దేవునిఎర్రవల్లిలో సర్పంచ్ శ్యామలయ్య, గుండాలలో సర్పంచ్ పుష్పకుమారిగణేశ్, అల్లావాడలో సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ యాలాల కావేరి మహేశ్వర్‌రెడ్డి, చనువల్లిలో అనసూయ, మాల్కాపూర్‌లో వెంకటమ్మ, కుమ్మెరలో శశికళపాండ్, ముడిమ్యాల్‌లో సువర్ణ, ఎన్కెపల్లిలో వనం లతామహేందర్ రెడ్డి, ఆలూర్‌లో అనంతరాములు, గొల్లపల్లిలో శ్రీనివాస్‌గౌడ్, కౌకుంట్లలో సర్పంచ్ వెంకట జెండా ఎగురవేశారు.

షాబాద్‌లో : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, పోలీస్ స్టేషన్‌లు, రాజకీయ పార్టీ కార్యాలయాలు, ఆస్పత్రులు, యువజన సంఘాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర కార్యాలయాలపై జాతీయ జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ అజీజ్, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ జ్యోతి, పీఏసీఎస్‌పై వైస్ ఛైర్మన్ పౌలయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రవికుమార్, వ్యవసాయ కార్యాలయంపై ఏవో సంయుక్త, విద్యుత్ కార్యాలయంపై ఏఈ ప్రశాంత్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయంపై ఎంఈవో గోపాల్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంపై ఛైర్మన్ వెంకటయ్య, మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీ కార్యాలయాలపై ఆయా గ్రామాల సర్పంచ్‌లు జెండా ఎగురవేశారు.

మొయినాబాద్‌లో: మండలంలో మంగళవారం ప్రభుత్వ కార్యాలయాలు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలు. అంగన్‌వాడీలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు తమ కార్యాలయ ఆవరణలలో జాతీయ జండాను ఎగరవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిత, జడ్పీటీసీ చంద్రలింగంగౌడ్, ఎంపీడీవో సుభాషిణి. తహసీల్దార్ నాగయ్య, సీఐ సునిత, పీఏసీఎస్ ఛైర్మన్ జగన్మోహన్ రెడ్డి, పశువైద్యాధికారి బి.జయాదేవి. వ్యవసాయ అధికారి రాగమ్మ, ఈవో ఆర్‌డీ విఠల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు గ్రామస్థులు, యువకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఏబీవీపీ ఆద్వర్యంలో మొయినాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జండావిష్కరణ చేశారు. హిమాయత్‌నగర్ ఎన్‌టీఆర్ మోడల్ స్కూల్‌లో జండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాఠశాల సీవోవో మోహన్‌రావు, డైరక్టర్ ఎన్ఎస్ ప్రసాద్, ప్రిన్సిపల్ ఎస్‌జె రెడ్డి, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం పేర్కొన్నారు. కేతిరెడ్డిపల్లిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పాఠశాలకు తన వంతు సహాయంగా రూ.50 వేలు ఇవ్వనున్నట్లు కేఎస్ రత్నం కూతురు డాక్టర్ ప్రవీణ తెలిపారు. కేఎస్ రత్నం కుటుంబ సభ్యులను గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ శోభ, ఉప సర్పంచ్ కరుణయ్య, హెచ్ఎం నర్సింహులు పాల్గొన్నారు.



చేవెళ్లలో జెండా ఎగరవేసి వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కాలెయాదయ్య



మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కేఎస్ రత్నం, సర్పంచ్

ఎస్‌బీ హెడ్‌కానిస్టేబుల్ శ్రీశైలంకు కమెండేషన్ ఫర్ మెరిటోరీస్ సర్టిఫికెట్ అందజేశారు. ఉత్తమ సేవలందిస్తున్నందుకుగాను ఈ పురస్కారాన్ని అందజేశారు. మంగళవారం నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు అభినందించారు.

మండల పరిదిలోని నజీబ్‌నగర్‌లో గల కస్తూర్బాగాంధీ పాఠశాలకు స్వచ్ఛపాఠశాల అవార్డు లభించింది. ఇందుకు సంబంధించిన అవార్డును, ప్రశంసాపత్రాన్ని మంగళవారం గచ్చిబౌలీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ హరాశకు అందజేశారు. రాష్ట ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

శంకర్‌పల్లిలో: మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ వద్ద ఎంపీపీ నర్సింహులు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కార్యాలయం వద్ద ఛైర్మన్ ఒగ్గు మల్లేశం, సొసైటీ వద్ద ఛైర్మన్ మోహన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై క్రాంతి కుమార్, రామక్రిష్ణా విద్యాలయంలో కరస్పాండెంట్, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి జన్వాడ ఉన్నత పాఠశాలలో ఎంఈవో అక్బర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ నాగనిర్మల, పర్వేద సర్పంచ్ బుచ్చిరెడ్డి, సబ్ రిజిస్ట్రార్ సిరాజ్ అన్వర్, ఎల్వర్తి సర్పంచ్ గురోత్తంరెడ్డి, జన్వాడ సర్పంచ్ వసంతలక్ష్మి, మీర్జాగూడ సర్పంచ్ సంజీవ, మహారాజ్‌పేట్ సర్పంచ్ యాదమ్మ, మోకిల సర్పంచ్ ఆనంద్, బుల్కాపూర్ సర్పంచ్ లక్ష్మమ్మ, శంకర్‌పల్లి సర్పంచ్ శ్రీధర్, సింగాపురం సర్పంచ్ మాణిక్‌రెడ్డి, ఛైతన్య యూత్ గ్రంథాలయం వద్ద ఎంపీటీసీ అశోక్‌కుమార్, వాసవి సంఘంలో అధ్యక్షుడు పురం రామక్రిష్ణ హెల్పింగ్‌హ్యాండ్ సంస్థ వద్ద అధ్యక్షుడు నవీన్ కుమార్ జెండా ఎగురవేశారు.

వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ హన్మంత్‌రెడ్డి, రేవతి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ శ్రీవివాసరావు, జాగృతి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నరేందర్, ఛైతన్య జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ శోభా, టంగటూరు సర్పంచ్ నర్సింహారెడ్డి, ప్రొద్దటూరు సర్పంచ్ బుచ్చమ్మ, చందిప్ప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు జాతీయ జెండాను ఆయా గ్రామ పంచాయతీలలో ఎగురవేశారు.

టంగటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎమ్‌పీహెచ్‌ఏ (ఎఫ్) ధనలక్ష్మికి ఉత్తమ అవార్డు వచ్చింది. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్‌లో ఉపముఖ్యమంత్రి మహమూద్ ఆలి, కలెక్టర్ రఘునందన్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి బాలాజీపవార్‌ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అదే విధంగా శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటయ్య సైతం అవార్డు అందుకున్నారు. 132 పీట్ల జాతీయ జెండాను పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. జాతీయ నాయకుల కీర్తిని స్మరిస్తూ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. భారతదేశంలో భిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికీ మనమంతా ఒక్కటేననే జాతీయ భావాన్ని వంట పట్టించుకోవాలని నాయకులు సూచించారు. చౌరస్తాలో మానవ హారం నిర్వహించారు. ఈ ఊరేగింపులో పలు యువజన విభాగాలు పాలుపంచుకున్నాయి. ఎమ్మెల్యే యాదయ్య, ఎంపీపీ నర్సింహులు, వైస్ ఎంపీపీ శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



షాబాద్ పోలీసు స్టేషన్‌లో గౌరవ వందనం సమర్పిస్తున్న ఎస్సై రవికుమార్, సిబ్బంది



షాబాద్‌లోని బీజేపీ కార్యాలయంపై..



శంకర్‌పల్లిలో భారీ జాతీయ జెండాతో ఊరేగింపు



మొయినాబాద్ ఎన్‌టీఆర్ మోడల్ స్కూల్‌లో జండా ఆవిష్కరణ



శంకర్‌పల్లిలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్సై క్రాంతికుమార్, సిబ్బంది



శంకర్‌పల్లిలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు కుంకుమ దిద్దుతున్న ఎంపీపీ



చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయంపై జెండాకు గౌరవ వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ గోపీరామ్ తదితరులు

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 'హరితహారం'

ఆమనగల్లు : ఆమనగల్లు పట్టణంలోని పరమేశ్వరి రైస్ మిల్లు ఆవరణలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హరితహరం కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కండె సత్యనారాయణ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు ఉద్యమంగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.

రైతులకు చెక్కుల పంపిణీ

కడ్తాల్ : మక్తమదారం గ్రామానికి చెందిన 33 మంది కూరగాయల రైతులకు ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి చెక్కుల రూపంలో రైతులకు పంపిణీ చేశారు.

ఊరూవాడ త్రివర్ణ శోభితం

- ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు
- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- వీధుల్లో మార్మోగిన విద్యార్థుల ప్రభాతభేరి
- వేడుకల్లో పాల్గొన్న నేతలు, అధికారులు, ప్రజాప్రతినిధులు


ఆమనగల్లులో వేషధారణ



విద్యార్థులకు బహుమతుల ప్రదానం


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి


మాడ్గుల పోలీస్ స్టేషన్లో..


తలకొండపల్లిలో జెండావిష్కరణలో తహసీల్దార్



వేడుకల్లో తల్లోజు ఆచారి


జెండా వేడుకల్లో అధికారులు, నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంతో పాటు మండలం లోని అన్ని గ్రామాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఊరు... వాడ.. త్రివర్ణశోభితం సంత రించుకుంది. జెండా పండుగ వేడుకల్లో ప్రజాప్రతి నిధులు, నాయకులు, అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంస్థల, యువజన,కుల సంఘాల ఎదుట, కాలనీలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. ఉదయం వీధుల్లో పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన ప్రభాత భేరీ మారుమ్రోగింది. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జాతి నేతల వేషధారణలు అమితంగా ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

కార్యాలయాలపై జెండావిష్కరణ

ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయం ఎదుట జడ్పిటిసి సభ్యుడు కండె హరిప్రసాద్ తో కలిసి ఎంపిపి తల్లోజు లలిత వెంకటయ్య, సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు, నాయిబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ ఎదుట బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐలు రామలింగారెడ్డి , సురేశ్ యాదవ్‌లతో కలిసి సీఐ రవీంద్రప్రసాద్, సింగిల్‌విండో కార్యాలయం వద్ద చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, గ్రామపంచాయతి కార్యాలయం వద్ద సర్పంచ్ గుర్రం కరుణశ్రీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఎల్.రామ్మోహన్, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సిఐ సుధాకర్, డ్రైవర్ల అసోసియేషన్, మథర్సా వద్ద ఎస్‌ఐ సురేశ్ యాదవ్ , ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట మెడికల్ అఫీసర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జెండా దిమ్మె వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఏఓ అరుణకుమారి, ఎమ్మార్సీ భవనం వద్ద ఎంఈఓ రామేశ్వర్‌రెడ్డి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిడిపిఓ సుగుణ, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ రమేశ్‌గౌడ్‌తో కలిసి డీఈ రవీందర్ ,పశువైద్యశాల వద్ద డాక్టర్ రుద్రాక్ష విజయ్‌కుమార్, మార్కెట్‌యార్డ్‌లో కార్యదర్శి రవీందర్‌రెడ్డి,ఆమనగల్లు లక్ష్మీఫైనాన్స్ వద్ద జరిగిన జెండా వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

కడ్తాల్ : కడ్తాల్ మండలంతో పాటు అన్ని గ్రామాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద రవికుమార్,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్‌ఐ శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీక్యానాయక్, బిసి సంఘం వద్ద వెంకటేశ్‌లు ఎదుట జాతీయ జెండాలను ఎగర వేశారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపిటిసి సభ్యులు చేగూరి వెంకటేష్, గురిగల్ల లక్ష్మయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యం. నర్సింహ్మా, డిసిసి అధికార ప్రతినిధి గూడూరి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నకిషన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బీక్యానాయక్, భాస్కర్ రెడ్డి, చందోజి, మంగళపల్లి నర్సింహ, జహంగీర్ అలీ, లాయక్‌అలీ, రాములు, బిక్షపతి, జహంగీర్ బాబా, ఆనంద్, మోహన్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేశ్ విద్యార్థిని,విద్యార్థులు ,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తలకొండపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ ఎదుట ఎంపిపి లక్ష్మీదేవి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఆర్.పి.జ్యోతి, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్‌ఐ సైదబాబు, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ గట్ల కేశవ రెడ్డి, గ్రంథాలయం వద్ద రాజు, హెచ్‌పి గ్యాస్ వద్ద ఉప్పల వెంకటేశ్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏఓ రాజు, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ నిర్మలమ్మ, ఆసుపత్రి వద్ద డాక్టర్ శారద, అంబేద్కర్ విగ్రహం వద్ద కృష్ణ, టిడిపి కార్యాలయం వద్ద అశోక్, చెన్నకేశవ యూత్ వద్ద శంకర్, పశువైద్య శాల వద్ద నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల : మండల పరిషత్ ఎదుట ఎంపిపి జైపాల్ నాయక్, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ సునితకొండల్ రెడ్డి, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటి తహసీల్దార్ శ్రీను, ఆసుపత్రి వద్ద డాక్టర్‌లలిత, ఎమ్మార్సీ వద్ద ఎమ్ఈఓ రామాంజన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ గిరీశ్‌కుమార్, ఎశువైద్య శాల వద్ద డాక్టర్ శేఖర్,విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ రాజశేఖర్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ గౌతమ్,ఆయా పాఠశాలల వసతి గృహాలు ,పాలశీతలీకరణ కేంద్రం వద్ద అధ్యక్షుడు జెల్ల యాదయ్య, నల్లచెరువు గ్రామంలో అంబేద్కర్‌యువజన సంఘ నాయకుడు కట్ట రాజశేఖర్‌లు జెండాలను ఎగర వేశారు. ఆయా కార్యక్రమాలలో జడ్పిటిసి పగడాల రవి, ఎంపిటిసిలు జంగయ్య గౌడ్, నిరంజన్,లాలయ్య గౌడ్,దేవేందర్, నాయకులు కొండల్‌రెడ్డి, జంగయ్య, రాములు పాల్గొన్నారు.


గాంధీ వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థి

మృతుని కుటుంబానికి పరామర్శ

తలకొండపల్లి : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తలకొండపల్లికి చెందిన ఓ దినపత్రిక సీనియర్ పాత్రికేయుడు మీసాల యాదయ్య కుటుంబాన్ని మంగళవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. యాదయ్య మృతి పట్ల సంతాపం తెలిపారు. కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎంపి పి లక్ష్మీదేవి రఘురాములు, జడ్పిటిసి నర్సింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కడ్తాల్/తలకొండపల్లి : కడ్తాల్, తలకొండపల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. ఎమ్ఈవో రామేశ్వర్ రెడ్డి సర్పంచ్ నంద్యానాయక్, హెచ్.ఎమ్. విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి బ్యాగులు పంపిణీ చేశారు. చైర్మన్ రవినాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

మాడ్గుల : మాడ్గుల మండల కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి పండుగను పరుస్కరించుకొని శ్రీకృష్ణయూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో కబడ్డి పోటీలను నిర్వహించారు. కబడ్డీ పోటీలను టిడిపి సీనియర్ నాయకుడు కొండల్ రెడ్డితో కలిసి ఎస్‌ఐ గిరీశ్‌కుమార్ పోటీలను ప్రారంభించారు. చదువుతోపాటు క్రీడలు ఎంతో ఉపయోగపడుతాయని ,క్రీడల వల్ల శరీరదారుఢ్యం, మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జంగయ్య గౌడ్, నిర్వాహకులు, సంఘం నాయకులు రమేశ్ యాదవ్, మహేందర్, మల్లేశ్, తిరుపత య్య, పెద్దయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

- సూర్యలక్ష్మి కాటన్ మిలు మిల్లు అధ్యక్షుడు ఆర్.ఎల్.నారాయణ

ఆమనగల్లు : కార్మికుల సంక్షేమం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆమనగల్లు సూర్యలక్ష్మీకాటన్ మిల్లు అధ్యక్షుడు ఆర్.ఎల్. నారాయణ, కార్మిక సంఘం అధ్యక్షుడు తల్లోజు ఆచారిలు తెలిపారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతూనే మిల్లు ఉత్పత్తి పెంపుకు కృషి చేయాలని వారు సూచించారు. ఆమనగల్లు సూర్యలక్ష్మీ కాటన్‌మిల్లులో మంగళవారం కార్మి కుల సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి నారా యణ, ఆచారిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్మికులకు వివిద పోటీలు నిర్వ హించి బహుమ తులు ప్రదానం చేశారు. రాష్ట్రంలో మరెక్కడ లేని విధంగా సూర్యలక్ష్మీ కాటన్ మిల్లు కార్మికులకు వేతనాలు, బోనస్, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మిల్లు ఉపాధ్యక్షుడు సాయిబాబా, ఎజిఎమ్ శ్రీనివాస రావు, ఆఫీస్ మేనేజర్‌రఘుపతి రావు, బ్రహ్మం, జడ్పీటీసీ హరిప్రసాద్, ఎంపిపి తల్లోజు లలితవెంక టయ్య, ఎంపిటిసిలు పత్యానాయక్, సుండూరి ఝాన్సీ శేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి గోరటి నర్సింహ, మండల అధ్యక్షుడు సి.హెచ్.లక్ష్మణ్, కార్మిక సంఘం నాయకులు లక్యానాయక్, యాదయ్య, పంతూ,చందర్,బ్రహ్మం, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ, పాల్గొన్న కార్మికులు

'సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం'

మంచాల : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సికిందర్‌రెడ్డి అన్నారు. మంచాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్పుల చంద్రయ్య, మార సురేష్, జిల్లా నాయకులు చిందం రఘుపతి, బుస్సు పుల్లారెడ్డి, కందాల శ్రీశైలం, పల్లె జంగారెడ్డితో కలిసి మాట్లాడారు. పేదల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారని చెప్పారు. మంచాల మండలంలో టీఆర్‌ఎస్‌ను తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు ఉయ్యాల కృష్ణ, నాగభూషన్, చెరుకూరి జంగయ్య, శేఖర్‌గౌడ్, యాట జంగయ్య, బోయినపల్లి మల్లేష్, రఘు, హన్మంత్‌రెడ్డి, వినోద్, లక్ష్మన్, విజయ్, నాగేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఎగిరిన త్రివర్ణపతాకం

ఇబ్రహీంపట్నం : 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఇబ్రహీంపట్నం టౌన్ సహా ఊరూరా మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేట్ సంస్థలపై జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. ఇబ్రహీంపట్నం కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భానుమతి, ఏసీపీ కార్యాలయంపై ఏసీపీ ఎస్.మల్లారెడ్డి, పోలీస్‌స్టేషన్‌పై సీఐ వి.స్వామి, తహసీల్దార్ కార్యాలయంపై తహసల్దార్ కె.వెంకట్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదుట డిప్యూటీ ఈఈ విజయలక్ష్మి, సైంట్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్యదర్శి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో వరప్రసాద్‌రెడ్డి, సివిల్ ఆసుపత్రిపై డా. శ్రీనివాస్, నగర పంచాయతీ కార్యాలయంపై చైర్మన్ కె.భరత్‌కుమార్, మహిళా బ్యాంకుపై చైర్మన్ సంగీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై ప్రిన్సిపాల్ కేశవరావు, జూనియర్ కళాశాలపై ప్రిన్సిపాల్ సయీద్ హుస్సేన్, ఐసీడీఎస్ కార్యాలయంపై సీడీపీవో జి.శాంతిశ్రీ, మార్కెట్ కమిటీ కార్యాయలంపై చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయంపై సీనియర్ నాయకుడు పాశం లక్ష్మీపతిగౌడ్,



ఇబ్రహీంపట్నంలో జెండా ఎగురవేస్తున్న డీఈ విజయలక్ష్మి

టీడీపీ కార్యాలయంపై జక్కారాంరెడ్డి త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. నవభారత నిర్మాణం, అవినీతి లేని సమాజం, తీవ్రవాదం లేని భారతదేశం కోసం కృషి చేస్తానని ఎంపీడీవో అనిల్‌కుమార్ ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, పౌరులతో ప్రమాణం చేయించారు. ఈ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, జడ్పీటీసీ పొట్టి అయిలయ్య, నగర పంచాయతీ కమిషనర్ టి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ



ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ప్రమాణం చేస్తున్న ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, ఎంపీడీవో అనీల్‌కుమార్

పార్టీల నాయకులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉత్తమ పురస్కారాలు...

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించిన పలువురు అధికారులు మంగళవారం గచ్చిబౌలిలో జరిగిన వేడుకల్లో డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు చేతుల



యాచారం మండల పరిషత్ కార్యాలయంపై జెండావిష్కరిస్తున్న రమావత్‌జ్యోతి

మీదుగా పురస్కారాలు అందుకున్నారు. ఇబ్రహీంపట్నం ఆర్డీవో మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ కె.వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో అనీల్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కె.రాములు ఈ పురస్కారాలు అందుకున్నారు. సైబరాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యాచారం మండలంలో...

యాచారం : మండలంలోని వివిధ గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. యాచారం ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీపీ రమావత్ జ్యోతి నాయక్, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ సి.పద్మనాభరావు, వ్యవసాయశాఖ శాఖ కార్యాలయంపై వ్యవసాయాధికారి జి.ఎస్.సందీప్‌కుమార్, ఇందిరాక్రాంతి భవనంపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, ట్రాన్స్‌కోలో ఏఈ శ్రీనివాస్, ప్రభుత్వాసుపత్రిపై వైద్యాధికారి డాక్టర్ కరుణశ్రీ, ఆయుర్వేద ఆసుపత్రిపై డాక్టర్ ప్రభాకర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోపీకృష్ణ, ఎమ్మార్సీ భవనంపై ఎంఈవో పి.ఎస్.వినోద్‌కుమార్, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహా, పోలీస్‌స్టేషన్‌పై సీఐ కె.చంద్రకుమార్, అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ సంఘాల నాయకులు కృష్ణ, గున్‌గల్‌లో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అచ్చన మల్లికార్జున్, టీడీపీ కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి జోగు కృష్ణ. సహకార సంఘం భవనంపై చైర్మన్ సుదర్శన్‌రెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కాగా కార్యక్రమాలలో ఆయా పార్టీల నాయకులు తలారి మల్లేష్, గౌర నర్సింహ, దశరథ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాచారం గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మారోజు కళమ్మశ్రీనివాస్ ఉచితంగా దుస్తులు అందజేశారు. విధుల్లో ఉన్న సమయంలో విధిగా యూనిఫాం ధరించాలని సర్పంచ్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పు బాష, తదితరులు పాల్గొన్నారు. కాగా ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామాభివృద్ధికి పాటుపడతామని ఆయా పంచాయతీల



ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో జెండా ఎగురవేస్తున్న సత్తు వెంకటరమణారెడ్డి

సర్పంచులు శపథం చేశారు.

ఎస్‌బీఐపై ఎగరని జాతీయ జెండా

యాచారం మండలం నంది వనపర్తిలోని ఎస్‌బీఐ పై అధికారులు జాతీయ జెండను ఎగురవేయలేకపోయారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. ఇలా చేయడం భావ్యం కాదని గ్రామస్థులు విమర్శించారు.

మంచాల మండలంలో...

మంచాల : 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల పరిధిలో మంగళవారం ఘనంగా జరుపకున్నారు. మంచాల మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీపీ జయమ్మ జెండావిష్కరణ చేయగా సహకార సంఘ కార్యాలయంపై చైర్మన్ ఎం.సికిందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్‌స్టేషన్ ఎదుట సీఐ రాజాగంగారాం జెండావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దన్నె బాషయ్య, ఎంపీడీవో నాగమణి, తహసీల్దారు సుచరిత, ఈవోఆర్డీ మధుసూదనాచారి, ఎంఈవో రఘుకుమార్, ఏపీఎం శోభ, డా. విజయలలిత, ఎంపీటీసీలు నూకం ఉమ, కిష్టమ్మ, ఎండీ సలీం, శ్రీకాంత్, సర్పంచ్ పుడుత కిష్టమ్మ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బోళ్ల జగన్, వివిధ గ్రామాల్లో జరిగిన స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచులు ఆనంగళ్ల యాదయ్య, జిలమోని సత్తయ్య, గోరె మంగ, ఏర్పుల యాదయ్య, పోచమోని కృష్ణ, మావిళ్ల బాలమణి, రాచకొండవాసవీ, పుడుత నాగరాజు, నర్సింగ్ అనిత, నారియాదయ్య, దండు నర్సింహ, కాళ్ల చంద్రమ్మ, జగదీష్, గోసుల అయిలమ్మ, ఎంపీటీసీలు చెరుకూరి సునీత, ఉయ్యాల కృష్ణ, రఘు, వివిధ పార్టీల నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, చీరాల రమేష్, చిందం రఘుపతి, ఏర్పుల చంద్యయ్య, మార సురేష్, జానీపాష తదితరులు పాల్గొన్నారు.



ఆదిభట్లలో జాతీయ జండాలతో విద్యార్థులు

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు..

మంచాల : గ్రామీణాభివృద్ధిశాఖలో పని చేస్తూ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులు అవార్డులు పొందారు. వీరిలో మంచాల మండల పరిధి లోయపల్లి టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, ఆరుట్ల ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహ మంగళవారం డిప్యూటీసీఎం మహమూద్ అలీ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

ఆదిభట్లలో...

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండలంలో మువ్వన్నెల జండా రెపరెపలాడింది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కొంగర కలాన్ శ్రీనివాస స్మార్ట్ జీనియస్ పబ్లిక్ స్కూల్లో 'బాల్యంపై సెల్‌పోన్, సినిమాల ప్రభావం' అనే అంశంపై లఘు సినిమా చిత్రీకరించడం జరిగింది. గ్రామంలో ఐదు వందల మందితో జాతీయ జండాతో ఊరేగింపు నిర్వహించారు. ఆదిభట్ల గ్రామ పంచాయితి కార్యాలయంలో సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ పల్లె గోపాల్ గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ గోవిందరెడ్డి, సెయింట్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్‌రెడ్డి, ఎంపీపటేల్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాద్యాలు గోవర్ధన్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.



యాచారం పంచాయతీ సిబ్బందికి యూనిఫాం అందజేస్తున్న సర్పంచ్ ఉపసర్పంచ్‌లు



మేడిపల్లిలో గ్రామాభివృద్ధికి పాటుపడతామని శపథం చేస్తున్న సర్పంచ్ పంచాయతీ సిబ్బంది



మంచాలలో జాతీయ గీతం ఆలపిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



యాచారం తహసీల్దారు కార్యాలయంపై జెండ ఎగురవేస్తున్న పద్మనాభరావు



ఆరుట్లలో ప్రత్యేక వేషధారణలో చిన్నారులు

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

● జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం మహమూద్ అలీ
● వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాలోని గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహించిన ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు తెలంగాణ హరితహారం ర్యాలీని నిర్వహించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, గ్రామీణ నీటి సరఫరా, అగ్నిమాపక, పశుసంవర్థక శాఖ, మెడికల్ అండ్ హెల్త్ శాఖ శకటాలను ప్రదర్శించారు. వైద్యులు రుబెల్లా టీకా విశిష్టతను వివరించారు. ప్రభుత్వాసుపత్రుల్లోనే గర్భిణులకు అందించే సేవలు, కేసీఆర్ కిట్, అమ్మఒడి ప్రాముఖ్యతను ప్రదర్శన ద్వారా తెలియజేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ నిర్వహించిన శకటం ద్వారా మిషన్ భగీరథ పనులు, ఇంటింటికీ నీటి సరఫరా విధానాన్ని తెలియజేసే విధంగా వివరించారు. పశుసంవర్థక శాఖ ద్వారా కురుమ, గొల్ల యాదవులకు 75 శాతం సబ్సిడీ ద్వారా అందిస్తున్న గొర్రెల పథకం విశిష్టతను ప్రదర్శన ద్వారా వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఏర్పాటు చేసిన స్టాల్‌లో హోం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అభికా ఏర్పాటు చేసిన బ్యాగులను (పత్తితో చేసిన బ్యాగులు) ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీవనియంత్రణ ప్రయోగాలను ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధులకు పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. బ్యాంకు లింకేజీ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు (1806 సంఘాలకు రూ.40.56 కోట్లు) డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందజేశారు. హరిత మిత్ర అవార్డులతో పాటు స్వచ్ఛ విద్యాలయాలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మెరిట్ సర్టిఫికెట్ పంపిణీ చేశారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను డిప్యూటీ సీఎంతో పాటు జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య అందజేశారు. శ్రీనిధి బ్యాంకు ద్వారా ఐదు మంది విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. గచ్చిబౌలితో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు, పోలీస్‌స్టేషన్లు, ఐసీడీఎస్, మండల పరిషత్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, తహసీల్దారు, కోర్టు, బ్యాంకులు, ఆసుపత్రులు, సహకార సంఘాలు, యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎమ్మెల్యేలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మందుగా ఎల్బీనగర్‌లోని బహదూర్‌గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మేరా దేశ్క తిరంగ్ ఆయే' అనే సాంగ్‌పై డ్యాన్స్ చేశారు. అలాగే హైదర్‌షాకోట్‌లోని ఎస్ ఎంపీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'మనదేశం.. మన భారత దేశం' అనే సాంగ్‌పై ప్రదర్శన నిర్వహించారు. అలాగే బడంగ్‌పేటలోని శ్రీగాయత్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు 'వందేమాతరం' అనే సాంగ్‌పై డ్యాన్స్ చేశారు. వనస్థలిపురంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు 'హేన్ దేశ్‌హై వీర్ జవనోఁక' అనే పాటపై డ్యాన్స్ చేశారు. చివరగా శంకర్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన తెలంగాణ బోనాల ప్రదర్శన, డ్యాన్స్ అక్కడున్నవారిని ఆకట్టుకున్నాయి. తెలంగాణలోని సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఎల్లమ్మ, మల్లమ్మ, పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మలకు బోనాల సమర్పన, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను డిప్యూటీ సీఎంతో పాటు కలెక్టర్ రఘునందన్‌రావు అభినందించారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు.

వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాల పంపిణీ

వికలాంగుల శాఖ ఆధ్వర్యంలో 9 మంది వికలాంగ విద్యార్థులకు మూడు చక్రాల వాహనాలను డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. చెంపాపేట్‌కు చెందిన ఎస్. లక్ష్మీ, సరూర్‌నగర్‌లోని భగత్‌సింగ్ నగర్‌కు చెందిన ఎం. మల్లయ్య, చెంపాపేట్‌కు చెందిన ఎండీ రక్మోద్దీన్, మహేశ్వరం మండలం మక్తకంచ తాండాకు చెందిన ఆర్. శంకర్, ఇబ్రహీంపట్నం పరిధిలోని పటేల్‌గూడకు చెందిన కె. సునిత మూడు చక్రాల వాహనాలను పొందారు. అలాగే కొత్తూరు మండలం కడిచర్లకు చెందిన పి. శేఖర్, బొంరాస్‌పేట మండలం ఎంకపల్లికి చెందిన జి. రమేష్, సరూర్‌నగర్ పరిధిలోని చంపాపేట్‌కు చెందిన జి. నాగేశ్, చంపాపేట్‌కు చెందిన డి. శ్రవంతికి మూడు చక్రాల వాహనాలను అందజేశారు.

ఎస్సీ కార్పొరేషన్ కింద వాహనాలు, రుణాలు..

ఎస్సీ కార్పొరేషన్ కింద లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. కొందుర్గు మండలం వెంకిర్యాల్‌కు చెందిన టి. రామక్రిష్ణ, పికప్ వ్యాన్, అలాగే శ్రీ మనాపూర్‌కు చెందిన రమేష్‌కు కార్ టాక్సీ అందజేశారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం గ్రామానికి చెందిన శ్రీగిరి శ్రీనివాస్‌కు సెంట్రింగ్ అండ్ రూఫ్ మేకింగ్ యూనిట్‌ను అందజేశారు. రాజేంద్రనగర్ శివరాంపల్లి జాగీర్‌కు చెందిన మధ్యల స్వర్ణ, శారీ బిజినెస్ చేసుకునేందుకు రూ. 2 లక్షల రుణాన్ని అందజేశారు. శేరిలింగంపల్లికి చెందిన మద్దూరు సుధాకర్‌కు మినీ సూపర్ బజార్ ఏర్పాటు కోసం రూ. 5 లక్షల రుణాన్ని అందించారు. శేరిలింగంపల్లిలోని చందానగర్‌కు చెందిన కె. సుధారాణికి క్లాత్ అండ్ రెడిమేడ్ గార్మెంట్స్ బిజినెస్ కోసం రూ. 2 లక్షల రుణాన్ని అందించారు. కొందుర్గు మండలం రేగడి చిలకమర్రికి చెందిన పి. జయయ్యకు డెయిరీ ఏర్పాటు కోసం రూ. 4 లక్షల రుణాన్ని అందించారు. అదే విధంగా మొయినాబాద్ మండలం బాకారం జాగీర్‌కు చెందిన ఈ స్వరూపకు బుక్ అండ్ స్టేషనరీ ఏర్పాటుకు రూ. 2 లక్షలు, కె. నర్సిహకు డెయిరీ ఏర్పాటు కోసం రూ. లక్షల రూపాయల రుణాన్ని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అందజేశారు.

గుడుంబా మానేసిన కుటుంబాలకు..

గుడుంబా తయారీ మానేసిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం రూ. 2లక్షల ఆర్థిక సహాయాన్ని అందించింది. అందులో భాగంగా గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా లబ్ధిదారులకు వాహనాలను పంపిణీ చేయటం జరిగింది. ఆమనగల్లు మండలం పులిగోనిపల్లికి చెందిన బి. శంకర్‌కు ట్రాక్టర్‌ను అందజేశారు. తలకొండపల్లి గ్రామానికి చెందిన ఎన్ కలమ్మకు కారు టాక్సీని అందించారు. అదే విధంగా రాజేంద్రనగర్ మండలం కిస్మత్‌పూర్‌కు చెందిన ఎం. శ్రీనివాస్‌నాయక్ జిరాక్స్ మిషన్, రాజేంద్రనగర్ మండలం గగన్‌పహాడ్‌కు చెందిన ఎస్ దేవికి విస్తరాకుల యంత్రాన్ని అందజేశారు. రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌కు చెందిన అంబీబాయికి టైలరింగ్ కోసం కుట్టుమిషన్లనుఅందజేశారు.

మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఆటోలు..

మైనార్టీ కార్పోరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఆటోలను పంపిణీ చేశారు. అన్వర్, అక్బర్, ఖాజాపాష, షఫీ, గౌస్, జాఫర్, ఐహెచ్‌జీ ఖాన్‌కు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, పోలీసు కమీషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి అందజేశారు.

సీఎం చేతుల మీదుగా
విశ్వనాథ్ గుప్తాకు పురస్కారం

ఇబ్రహీంపట్నం: విద్యారంగంలో ఉత్తమ సేవలందించినందుకుగాను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.విశ్వనాథ్‌గుప్త 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు. గోల్కొండ కోటపై జరిగిన ఈ వేడుకల్లో ఆయనకు ఈ పురస్కారం ప్రదానం చేశారు. ఈ పురస్కారం కింద మూడు లక్షల రూపాయల చెక్కు, సిల్వర్ మెడల్, అధికారిక కమాండేషన్ అందజేశారు. సర్వీస్ బుక్కులో ఈ పురస్కారం తీసుకున్నట్లు నమోదు చేయడమేగాక ఒక సంవత్సరం ఇంక్రిమెంటు ఇస్తారు. గ్రూప్-2 కేటగిరీ రాష్ట్రస్థాయి ఉద్యోగుల్లో ఆయనకు ఈ పురస్కారం లభించింది. ప్రధానోపాధ్యాయుడిగా ఆయన విద్యార్థులకు అందించిన సేవలు, విధి నిర్వహణలో నిబద్ధతే ఈ పురస్కారం రావడానికి కారణమైంది. అంతేగాక దాతల సహకారంతో పాఠశాలను అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి తగు చొరవ చూపడమేగాక కార్పొరేట్ స్థాయిలో దీనిని తీర్చిదిద్దారు. పాఠశాలలో పచ్చదనం పెంచారు. కిచెన్ షెడ్డు నిర్మాణం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీల ఏర్పాటు, నీటి శుద్ధి యంత్రంతో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని మరింత బాధ్యతతో ముందుకు పోతానని అన్నారు. తనకు ఈ పురస్కారం రావడానికి తనతో పాటు పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి కూడా ఉందని అన్నారు.

వివిధ రంగాల్లో పురస్కారాలందుకున్నది వీరే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్) : వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. జిల్లాలో 147 మంది పురస్కారాలు అందుకున్నారు. ఇద్దరు ఉద్యోగులు తెలంగాణ ప్రొత్సాహక అవార్డులను అందుకున్నారు. కొత్తూరు మండలం కొడిచర్ల గ్రామ రెవెన్యూ అధికారి సయ్యద్ అప్సర్ అలీతో పాటు డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ తెలంగాణ ప్రొత్సాహక అవార్డులను అందుకున్నారు. సీపీవో శర్మ, టీఎస్‌డబ్ల్యూఈఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరుపాక్ష ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు.

రెవెన్యూ శాఖలో..

మధుకర్‌రెడ్డి, హరిప్రియ, స్వర్ణలత, లలిత, జి. సురేష్‌కుమార్, కె. వెంకట్‌రెడ్డి, ఆర్‌పీ జ్యోతి, వి. లావణ్య, బి. చందర్‌రావు, కె. రాములు, ఎండీ నయీమొద్దీన్, ఎ. శ్రీను, ఆర్. శ్రీనివాస్, కె. సుబ్రమణ్యం, కె. కీర్తిసాగర్, ఎంఏ ఖయాం, విజయకుమార్, ఎ. వరున్, అర్చన రమేష్, మల్లేష్, యాదగిరిరెడ్డి, మహాలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి, పి. నర్సింహ్మ, మహిపాల్‌రెడ్డి, కె. కామేశ్వరి, నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సైబరాబాద్ పోలీస్ పరిధిలో..

గంగాధర్, బాల్‌రాజ్, వెంకట్‌రెడ్డి, జి. విజయ్‌కుమార్, ఎస్ క్రిష్ణ, శ్రీశైలం, చెన్నయ్యగౌడ్, లవకుమార్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్, యు. నరేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

రాచకొండ పరిధిలో..

ఎస్. లింగయ్య, కాశీవిశ్వనాథ్, కె. జగనాథ్‌రెడ్డి, ఎంఏ గౌస్ మొయినోద్దీన్, డి. దిలీప్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, వి. శివరాజ్, ఎండీ ఖాజా సయిొద్దీన్, హర్షవర్ధన్‌రెడ్డి, టీవీవీ సత్యనారాయణ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

అగ్నిమాపక శాఖలో..

ఎస్. పద్మయ్య, డి. భాస్కర్, ఎ. యాదగిరి, ఆర్. ధనాంజల్, ఎ. శివకుమార్, ఎన్. రవీందర్‌రెడ్డి, వై. రమేష్, పి. మల్లయ్య, రామక్రిష్ణారెడ్డి, ఎం. హన్మంతరావు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో..

జయలక్ష్మి, కె. ధనలక్ష్మి, విజయ్‌కుమార్, వీజేఆర్‌కే ప్రసాద్, కె. శివశంకర్, రఘు, డి. జ్ఞానేశ్వర్, సత్యానందం, ఎండీ సత్తార్, పి. ఈశ్వర్, సబేర్ అలీ, బి. జగన్‌మోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

పశుసంవర్ధ, వ్యవసాయ, హార్టికల్చర్, మార్కెటింగ్ శాఖలో..

పశుసంవర్థక శాఖలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, వ్యసాయ శాఖలో ఈ.. దీన, కె. కోటేశ్వర్‌రెడ్డి, మార్కెటింగ్‌శాఖలో ఎం. వెంకటయ్య హార్టికల్చర్‌లో శ్రీనివాస్, కనకలక్ష్మి ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

బీసీ సంక్షేమ, సీఈవో జిల్లా పరిషత్, సివిల్ సప్లయ్‌లో..

బీసీ సంక్షేమ శాఖలోజె. సూర్య ప్రసాద్, రాయల్‌గౌడ్, సీఈవో జిల్లా పరిషత్‌లో ఎ.అనిల్‌కుమార్, సివిల్ సప్లయ్‌లో జి. నాగలక్ష్మి, కోఆపరేషన్‌లో కె. శ్రీనివాసులు, కె. చంద్రశేఖర్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

సెంట్రల్ బ్యాంకు, ఎడ్యుకేషన్, ఎండోమెంట్ శాఖలో..

సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్‌లో ఎం. అనురాధ, ఎడ్యుకేషన్‌లో ఎస్ లింగానందం, ఎండోమెంట్‌లో డి. మధుబాబు ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రౌండ్ వాటర్, జీవీకే, ఇండస్ట్రీస్, ఐఅండ్ పీఆర్ శాఖలో

గ్రౌండ్ వాటర్ విభాగంలో ఎం. రమేష్, సంధ్యారాణి, జీవీకే ఈఎంఆర్‌ఐలో భరత్ తేజావత్, మహేశ్వర్ కొడిపే, ఇండస్ట్రీస్‌లో శ్రీనివాసులు, ఎం. గంగయ్య, శ్రీకాంత్‌రెడ్డి, ఐఅండ్ పీఆర్‌లో ఎంఏ రషీద్, ఎండీ జైద్దీన్ పత్రాలను అందుకున్నారు.

పంచాయతీరాజ్, పింఛన్లు, ప్లానింగ్, బిల్డింగ్స్ డిపార్టు మెంట్‌లో..

పంచాయతీ రాజ్‌శాఖలో పి. కవిత, బి. శ్రీనివాస్‌రెడ్డి, డి. చిరంజీవచారి, సత్యప్రసాద్, భారతి, పింఛన్‌లో సయ్యద్ యూనూస్, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో జె సుధాకర్, వి. అశోక్‌రెడ్డి, ఎ. శీనయ్య, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్‌లో కె. అమృత, ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖలో..

నర్సింగ్ నాయక్, శివశంకర్‌రెడ్డి, ఎం. యాదగిరి, ప్రభాకర్, జి. నర్సింమ్మ, పి. వెంకటయ్య, పి. వీరయ్య, యాదగిరి, యాదయ్య, సోమశేఖర్‌రెడ్డి, సదామోహన్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

వివిధ శాఖలో..

సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలో ఎ. శశికుమార్, ఎండీ అఫ్జల్, సీఏఎల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఆర్. రామక్రిష్ణ, బి. శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ వసంతలక్ష్మిదేవి, జి. ఝాన్సీలక్ష్మిదేవి, వాణి ప్రసన్న, గిరిజన శాఖలో ఎన్. సుభాన్, యు. వెంకటేష్, అసిస్టెంట్ రీజనల్ కండక్టర్ ఎం. శ్రీనివాస్‌రెడ్డి, కె. శ్రీనివాస శర్మ, శంషాబాద్ సబ్‌రిజిస్ట్రార్ ఎంఏ నయీమ్, ఎస్ఏ ఆర్‌వో. అనిల్‌కుమార్, రవాణా శాఖలో వి. సురేందర్‌రెడ్డి, ఉపాసిని, జయక్రిష్ణసింగ్, సర్వేయర్ భాగ్యలక్ష్మి, శిశుసంక్షేమ శాఖలో జి. రమ, నిర్మల, పీవీ రమేష్ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.



'బాల్యం నుంచే ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలి'

మహేశ్వరం : విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత చదువులపై దృష్టి సారించి కృషి పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని తుక్కుగూడ సర్పంచ్ దేవరాయ సుధాకర్ అన్నారు. 2016-17లో టెన్త్ ఫలితాల్లో 10 కి 10 గ్రేడ్ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శివ, పల్లవి, మౌనికలకు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సర్పంచ్ రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు.


మహేశ్వరం కాంగ్రెస్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న శివమూర్తి


సహకార సంఘం కార్యాలయంలో..


మదర్సా పాఠశాలలో..


ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో..


కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో..

త్రివర్ణ పతాక రెపరెపలు

మహేశ్వరం : మండలపరిధిలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం మండలకేంద్రంలోని కోర్టు ముందు జడ్జి వెంకట్‌రాం, ఎండీవో కార్యాలయం ఎదుట ఎంపీపీ స్నేహాసురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తెన్మొళి, పోలీసుస్టేషన్‌లో సీఐ సునీల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదుట చైర్మన్ జ్యోతి లక్ష్మినర్సింహారెడ్డి, సహకారసంఘం వద్ద చైర్మన్ పోతర్ల అంబయ్యయాదవ్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ శ్రీనువాసులు, అటవీశాఖ కార్యాలయం ఎదుట ఎఫ్ఆర్‌వో కవిత, ఎస్టీవో కార్యాలయం ముందు ఎస్టీవో మోహన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్, వసతి గృహాల్లో వార్డెన్‌లు విఠల్‌నాయక్, ఉస్మాన్, బ్యాంకుల వద్ద ఆయా శాఖల మేనేజర్లు, ఐసీడీఎస్ కార్యాలయం ముందు సీడీపీవో షబాన, ఐకేపీ, అగ్నిమాపక కేంద్రం, విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో ఏఇ రాంరెడ్డి, వ్యవసాయ, కార్యాలయాల ఎదుట సంబందిత అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయితీ కార్యాలయాల ముందు ఆయా గ్రామాల సర్పంచులు మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలు, మహేశ్వరం ప్రాంతంలో ఉన్న మదర్సా వద్ద ముస్లీం నాయకులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

వివిధ పార్టీ కార్యాలయాల వద్ద..

టీఆర్ఎస్ కార్యాలయం ముందు హన్మగళ్ల చంద్రయ్య, టీడీపీ కార్యలయంలో అల్లె శంకర్, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట మోదిని శివమూర్తి, బీజేపీ కార్యాలయంలో పోతర్ల సుదర్శన్ యాదవ్‌లతోపాటు పలు యువజన సంఘాల నాయకులు వారివారి కార్యాలయాల్లో జాతీయజెండాలను ఆవిష్కరించారు.

కందుకూరులో...

కందుకూరు : మండలపరిధిలోని 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పోలీస్టేషన్ ఎదుట సీఐ విజయ్‌కుమార్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ పి.క్రిష్ణకుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ అశోక్ గౌడ్, మండల స్నేహమహిళ సోసైటీ ఎదుట ఆ సంఘం చైర్మన్ గంగాపురం కవిత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మహిళమ్యాక్స్ ఎదుట ఆసంఘం చైర్మన్ రత్నాబాయి, సహకారసంఘం కార్యాలయం ఎదుట చైర్మన్ మల్లేష్, ఆర్‌డబ్ల్యుఎస్ డివిజన్ కార్యాలయం ఎదుట డీఈ శ్రీధర్‌రావు, ఫారెస్టు డివిజన్ కార్యాలయం ఎదుట అధికారి సత్యనారాయణ, మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వెంకటేశం, విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఏఈ చక్రపాణి, ఎస్‌బీఐ బ్యాంకు వద్ద మేనేజర్ అచ్చుతాంబ జాతీయ జెండాను ఎగుర వేశారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాల కార్యాలయాల ఎదుట జెండా పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, వైస్ ఎంపీపీ అనేగౌని సంధ్యాదామోదర్‌గౌడ్, ఉషాకిరణ్, అనురాధ, శంశుద్దీన్, మూల హన్మంత్‌రెడ్డి, వట్నాల ఈశ్వర్‌గౌడ్, ఏనుగు శ్రావణి, బండి లక్ష్మమ్మ. పసుపుల నీలమ్మ, వెంకటయ్య, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయాల ఎదుట...

బీజేపీ కార్యాలయంలో సాధ మల్లారెడ్డి, కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ఎస్ కృష్ణానాయక్, టీఆర్ఎస్ కార్యాలయం వద్ద పున్న బిక్షపతి టీడీపీ కార్యాయలంలో ఎగ్గిడి సత్తయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.

శంషాబాద్‌లో..

శంషాబాద్ : మండలకేంద్రం శంషాబాద్ తోపాటు కొత్వాల్‌గూడ, సాతంరాయి, గగన్ పహాడ్ గ్రామాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శంషాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ సిద్దేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్నిప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, కార్యాలయాలు, ఆటో యూనియన్, ట్యాక్సీ స్టాండ్, యువజన సంఘాలు, పార్టీ కార్యాలయాల ఎదుట జాతీయజెండాలను ఆవిష్కరించారు.

శంషాబాద్‌రూరల్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ యువజన సంఘాలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సుల్తాన్‌పల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండుఇస్తారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన పాఠశాలకు సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. తొండుపల్లిలో సర్పంచ్ బక్కరత్నం, నర్కూడలో హనుమాన్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ త్రివరణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్, ఉప సర్పంచ్ దేవమ్మ ఉప సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

ఉత్తమ సేవకు అవార్డులు

ప్రభుత్వ సంక్షేమ ఫథకాల అమలులో తనదైన పాత్ర పోషించి, ప్రజలకు సేవలందించిన కందుకూరు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ శ్రీధర్‌రావుకు, ఆధునిక వ్యవసాయం, ప్రభుత్వ పథకాల అమలు వంటి కార్యక్రమాల ను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తూ వ్యవసాయ రంగంలో ఉత్తమ సేవలందించినందుకుగాను మహేశ్వరం మండల వ్యవసాయ అధికారి కోటేశ్వర్‌రెడ్డికి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డును మంగళవారం నగరంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.


సహకారం సంఘం కార్యాలయం వద్ద..


కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట..


టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట..


శంషాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో..


సుల్తాన్‌పల్లిలో సౌండ్ సిస్టమ్ అందజేస్తున్న ఇస్తారి

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి : ఎంఈవో

మహేశ్వరం : విద్యార్థులు కష్టమనకుండా ఇష్టపడి విద్యనభ్యసించినప్పుడే జీవితంలో అనుకున్నది సాధించగలరని మండల విద్యాధికారి కృష్ణ అన్నారు. మండల పరిధిలోని తుమ్మలూరు రెవెన్యూలో గల భాష్యం భ్లూమ్ విద్యాసంస్థలో విద్యార్థులు - నాయకత్వ లక్షణాలు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహేశ్వరం మండలంలో సువిశాలమైన మైదానం, ఆహ్లాదకరమైన వాతావరణంలో భాష్యం విద్యా సంస్థ ఏర్పాటు కావడం ఈ ప్రాంత విద్యార్థుల అదృష్టమన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు క్రీడలు, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్ పాల్గొన్నారు.


విద్యార్థిని అభినందిస్తున్న ఎంఇవో కృష్ణ

పటేల్ యువజన సంఘం కమిటీ ఎన్నిక

మహేశ్వరం : యువజన సంఘాలు రాజకీయాలతో సంబంధం లేకుండా సమాజసేవతోపాటు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సర్దార్‌పటేల్ యువజన సంఘం అధ్యక్షుడు పులిమోజు వెంకటాచారి అన్నారు. మంగళవారం మండలంలోని కొంగర రావిరాల గ్రామంలో సర్దార్‌పటేల్ యువజన సంఘం నూతన కార్యవర్గసమావేశం జరిగింది. కార్యక్రమంలో వెంకటాచారిని ఏకగ్రీవంగా సంఘం అద్యక్షునిగా ఎన్నుకున్నారు.


సంఘం అధ్యక్షుడు పులిమోజు వెంకటాచారి

సర్దార్‌పటేల్ యువజనసంఘం కమిటీ

మండలపరిధిలోని కొంగర రావిరాల గ్రామ సర్దార్‌పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులిమోజు వెంకటాచారి, ఉపాధ్యక్షుడిగా జి. వీరేశం, ప్రధానకార్యదర్శిగా మురళీకృష్ణ, సహాయకార్యదర్శిగా కె. సుధాకర్, సాంస్కృతిక కార్యదర్శిగా జె. పాండు, క్రీడా కార్యదర్శిగా కె. కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.సురేష్, కార్యవర్గసభ్యులుగా వెంకటేష్, తిరుమలేష్, సత్యనారాయణ, అనిల్‌కుమార్, సాయికుమార్‌లను ఎన్నుకున్నారు.

'వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి'

శంషాబాద్ : వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ ప్రసాద్ సూచించారు. బీఎంఎస్ యూనియన్ నాయకుడు నందకిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం ఆటో టాక్సీ యూనియన్ డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్‌రూల్స్ పాటించాలని సూచించారు. ఎస్సైలు రాములు, హైమద్‌పాష స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను, అమర వీరుల త్యాగాల గురించి వివరించారు. కార్మిక సంఘం నాయకుడు నందకిషోర్ మాట్లాడుతూ.. డ్రైవర్ల సమస్యలు తీర్చడంతోపాటు ట్రాఫిక్‌రూల్స్ అవగాహన కోసం ఈకార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్‌లకు చెందిన నాయకులు, డ్రైవర్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ ప్రసాద్

పేద విద్యార్థులకు ఉపకార వేతనం

షాద్‌నగర్‌టౌన్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్మసేవాసమితి షాద్‌నగర్ డివిజన్ శాఖ అధ్యక్షుడు పాతూరి వెంకట్రావు నేతృత్వంలో నలుగురు పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించారు. చటాన్‌పల్లి బీవీ రావు నగర్ కమ్యూనిటీ హాలులో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇంటర్‌లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఇలాగే ఉపకార వేతనాలు అందించి వారికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సేవాసమితి కార్యదర్శి పి. ప్రభాకర్‌రావు, వసంతరావు, శ్రీనివాసరావు, రామసుబ్బారావు, సాంబశివరావు, అజయ్‌చౌదరి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

త్రివర్ణ శోభితం

- ఘనంగా 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు
- వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


కేశంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట, నందిగామ ఉన్నత పాఠశాలలో..


క్యాంప్ కార్యాలయం ఎదుట జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మొగిలిగిద్దలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న బక్కని నర్సింహులు, కొత్తూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వందన సమర్పణ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

షాద్‌నగర్ టౌన్: షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. టీఆర్‌ఎస్ కార్యాలయం, తిరుమలకాలనీలో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, కేశంపేట రోడ్డు చౌరస్తా, శివాజీచౌక్ వద్ద మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ విశ్వం, ఆర్డీవో కార్యాలయం ముందు ఆర్డీవో కృష్ణ, కోర్టు సముదాయం ముందు సీనియర్ సివిల్ జడ్జి ప్రతిభాదేవి, తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ రామారావు, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ బుజ్జీబాబూనాయక్, ఏసీపీ కార్యాలయం ముందు ఏసీపీ శ్రీనివాస్, సీఐ కార్యాలయం, అంబేడ్కర్ కాలనీ, మల్లికార్జున కాలనీలో సీఐ శ్రీనివాసాచారి జెండాలను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సునిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్, మున్సిపల్ కమీషనర్ శరత్ చంద్ర, మాజీ మార్కెట్ చైర్మన్ నరేందర్, మాజీ ఎంపీపీలు ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలో..

షాద్‌నగర్ రూరల్: ఫరూఖ్‌నగర్ మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని మొగిలిగిద్దలో మెగాయూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన జెండాను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆవిష్కరించారు. కమ్మదనం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసచారి ప్రారంభించారు. 35 మంది రక్తదానం చేశారు. మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో మొదటిస్థానం పొందిన విద్యార్థులకు దాతలు సిరాజోద్దిన్, అంజయ్య నగదు బహుమతులు అందించారు.

కొత్తూర్‌లో..

కొత్తూర్: కొత్తూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శివశంకర్‌గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శకుంతల, పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సీఐ మధుసూదన్, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి జీవీ శ్రీనివాస్‌రాజు, ఐకేపీలో ఏపీఎం వెంకటేశ్, గ్రామ పంచాయతీలో సర్పంచ్ జెనిగె జగన్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు ఏనుగు జనార్ధన్‌రెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, రాందాస్‌నాయక్, సుజాత, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

కేశంపేటలో..

కేశంపేట: మండలంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లావణ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ బాల్‌రాజ్, పీహెచ్‌సీలో డాక్టర్ ప్రణీత్, పీఏసీఎస్‌లో శంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణం గావించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, సర్పంచ్ అమృతమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వాడవాడల, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంచందర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దినేష్, గ్రామ పంచాయతీ కార్యాలయంపై సర్పంచ్ కొమ్ముకృష్ణ జెండా ఎగురవేశారు.

చౌదరిగూడలో..

చౌదరిగూడ: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆర్. బాల్‌రాజ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ లింగం, గ్రామ సచివాలయంలో సర్పంచ్ బాలమణి, ఉన్నత పాఠశాలలో ఎంఈవో కిష్టారెడ్డి, పశువైద్యశాలలో విష్ణువర్ధన్‌గౌడ్, జెండాలను ఎగురవేశారు. మండలంలోని ఉన్నత పాఠశాలలో చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు పిరమిడ్ దృశ్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ చంద్రబాబుగౌడ్ పాల్గొన్నారు.


చౌదరిగూడ ఉన్నత పాఠశాలలో పిరమిడ్ ఆకారంలో విద్యార్థులు, కొందుర్గు తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ

కొందుర్గులో..

కొందుర్గు: మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రమీలరాణి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ గాయత్రి, జడ్పీహెచ్‌ఎస్ వద్ద హెచ్‌ఎం భానుప్రకాశ్‌రెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో శిరీష జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేష్‌పటేల్, పెంటయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పురస్కారాలు

కొత్తూర్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కొడిచర్ల గ్రామ వీఆర్వోగా పనిచేస్తున్న సయ్యద్ అప్సర్‌అలీ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ పురస్కారం అందుకున్నాడు. పహాణీ ధృవపత్రాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చి రైతులకు విశేష సేవలు అందించినందుకు గాను అప్సర్‌అలీని తెలంగాణ స్టేట్ ఎంప్లాయిస్ ఇన్‌సెంటివ్ స్కీమ్ కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. హైద్రాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర సంబురాలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహముద్‌అలీ చేతుల మీదుగా అప్సర్‌అలీ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నాడు. కొత్తూర్ ఆర్‌ఐ విజయ్‌సాగర్ కూడ ఉత్తమ సేవలు అందించినందుకుగాను ఉప ముఖ్యమంత్రి మహముద్‌అలీ చేతుల మీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.

షాద్‌నగర్‌టౌన్‌లో..

షాద్‌నగర్‌టౌన్: హరితహారం కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించిన మున్సిపల్ కమిషనర్ బి. శరత్‌చంద్రకు హరితహారం-హరితమిత్ర అవార్డును ప్రదానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చేతులమీదుగా శరత్‌చంద్ర అవార్డును, నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

కేశంపేటలో..

కేశంపేట: ఉత్తమ సేవలు అందించిన కేశంపేట మండల తహసీల్దార్ లావణ్యకు రాష్ట్ర ప్రభుత్వం పురస్కారాన్ని అందజేసింది. మంగళవారం హైదరాబాద్‌లోని సైబరాబాద్ కమిషనరేట్‌లో తహసీల్దార్‌కు ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ పురస్కారం అందజేశారు.

షాద్‌నగర్‌లో...

షాద్‌నగర్‌రూరల్: ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా గంట్లవెల్లి, బూర్గుల కార్యదర్శులు శ్రీనివాసులు, గిరిరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

ప్రైవేట్ కన్నా.. ప్రభుత్వ పాఠశాలలే మిన్నా


పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొందుర్గు: ప్రైవేట్ పాఠశాలల కన్నా.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. దాతలు హైదరాబాద్‌కు చెందిన హైదరాబాద్ ఏరియా రౌండ్‌టేబుల్-134, స్థానిక దివ్యశక్తి పరిశ్రమ యాజమాన్యం సహకారంతో 30లక్షల రూపాయలతో మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బాలుర పాఠశాల భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలో చురుకైన విద్యార్థులు ఉంటారని, వారికి సరైన ప్రోత్సహం లభిస్తే ఉన్నత స్థానాలకు ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బంగారు స్వరూప, సర్పంచ్ జహిరాబీ, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవమ్మ, ఉపాధ్యాయులు ఉశశ్రీ, లక్ష్మీ పాల్గొన్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి'

షాద్‌నగర్‌టౌన్: విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కౌన్సిలర్ ఐటీఐ రాజు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా పట్టణంలోని శ్రీనివాస కాలనీలో గల ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ జబ్బార్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ తఖీ, కౌన్సిలర్ మహేశ్వరి పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

కేశంపేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని నిర్దవెల్లి ప్రాథమిక పాఠశాలలో జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు విద్యార్థులు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పన్ని, ఉప సర్పంచ్ కృష్ణయ్య, పాఠశాల చైర్మన్ మహేందర్, భాస్కర్‌గౌడ్, జంగయ్య, రాజేందర్, అజహర్, రమేష్, అజీజ్‌ఖాన్, వాహేద్, సమీద్ తదితరులు పాల్గొన్నారు.



స్టేజీపై కూర్చున్న డిప్యూటీ సీఎం, అధికారులు



హరితహారంపై ప్రదర్శన



గౌరవ వందనం చేస్తున్న న్యాక్ శిక్షణ బృందం



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ప్రముఖులు

ఘనంగా జెండా పండుగ

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి స్టేడియంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మహమూద్ అలీ హాజరై ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలు రకాల శటాలను ప్రదర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్వాతంత్ర్య సమరయోధులను ఘనంగా సన్మానించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను డిప్యూటీ సీఎంతో పాటు కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండీల్య అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి.



విద్యార్థుల నృత్యాలు







జెండా వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం, కలెక్టర్



శంకర్‌పల్లిలో భారీ జాతీయ జెండాతో విద్యార్థులు



విద్యార్థుల ప్రదర్శన





పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం





అభివృద్ధి కార్యక్రమాలపై శకటాల ప్రదర్శన



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్

జెండా ఊంచా రహే హమారా..



గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C
అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	- 4	-1	+1	-2	+1	-3	+1	- 4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: **ఎ**
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: **సి**
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : -------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: **ఎ**
వివరణ: $11^2 + 11 = 121 + 11 = 132$ అలాగే $14^2 + 14 = 196 + 14 = 210$

3. **20:44:: 35: ---------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: **బి**
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: **డి**
వివరణ: 5 ఘనం $5^3 - 5 = 125 - 5 = 120$ అలాగే $8^3 - 8 = 512 - 8 = 504$

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: **బి**
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ---------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: **ఎ**
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ---------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: **డి**
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - **స్పోర్ట్స్ ట్రైనీల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూస్యూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహుదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు


కొమ్ము సుందర్‌రాజు

17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8
వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND FOR FUN CAME CAN CAR AND ARE TOO WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కొంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall Kachiguda - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

శుక్రవారం నుండి:

జగదాంబ - ఘట్‌కేసర్ **శ్రీప్రేమ** - తుక్కుగూడ

కృష్ణ సినిమా - నాగారం **సెలక్ట్** - మచ్చబొల్లారం

అక్రమాలకు కళ్లెం..


రేషన్ షాపుల్లో విజయవంతగా ఈ-పాస్ అమలు
బయోమెట్రిక్ ద్వారా సరుకులు పంపిణి
బియ్యం పంపిణీలో అవకతవకలకు అడ్డుకట్ట

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : రంగారెడ్డి జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్ఠ పరిచేందుకు ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమలు చేసింది. ఈ విధానంతో డీలర్ల అక్రమాలక్ చెక్ పడింది. జిల్లాలో జూలై నుంచి ఈ-పాస్ విధానం విజయవంతంగా అమలవుతోంది. అందుబాటులో ఉన్న 3జీ మెబైల్ నెట్‌వర్క్ సిమ్ కార్డులను రేషన్ డీలర్లకు అందజేశారు. ప్రజాపంపిణీ వ్యవస్థ సర్వర్‌కు అనుసంధానంగా ఉండే 3జీ మొబైల్ నెట్‌వర్క్ సిమ్‌కార్డులను డీలర్లకు అందజేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సర్వర్‌కు అనుసంధానంగా ఉండే 3జీ సిమ్ ద్వారా బయోమెట్రిక్ (ఈ-పాస్) యంత్రం పనిచేస్తుంది. ఇక ఈ-పాస్ యంత్రాన్ని ఎలక్ట్రానిక్ తూకాన్ని యంత్రాలకు అనుసంధానం చేశారు. దీంతో బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రంతో వినియోగదారుల వేలిముద్రలు తీసుకొని రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కచ్చితమైన కొలతలతో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నారు. రేషన్‌కార్డు దారుడు, లేదా ఆ కుటుంబంలోని లబ్ధిదారుల వేలి ముద్రలు ఉంటేనే సరుకుల పంపిణీ జరుగుతున్నది. దీంతో ఇతరులకు సరుకులను పంపిణీ చేసే అవకాశం లేకుండా పోయింది. సరుకుల తూకం సరిగా ఉంటేనే ఈ-పాస్ యంత్రం నమోదు చేసుకుంటుంది. తద్వారా నిత్యావసరాలు సక్రమంగా, సరైన తూకంతో వినియోగదారులకు అందుతున్నాయి. ఈ-పాస్ ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నిత్యావసర సరుకులు పొందేందుకు వినియోగదారులకు సులంభంగా మారింది. ప్రారంభంలో ఈ-పాస్ యంత్రాలు మొరాయించినప్పటికీ ప్రస్తుతం విజయవంతంగా పనిచేస్తున్నాయి. లబ్ధిదారుడి ఫోన్ నెంబర్‌ను ఈ-పాస్‌కు అనుసందానం చేయటంతో రేషన్ తీసుకున్న వెంటనే మెసేజ్ వస్తుంది. నేటివరకు రేషన్ డీలర్ వద్ద ఉన్న జాబితా ఆధారంగా సరుకులు అందించారు. సదరు కార్డుదారు వచ్చినా, ఆ పేరుమీద ఇంకెవరు వచ్చినా సరుకులు ఇచ్చేవారు. చాల మంది లబ్ధిదారులు ఇతర పనులు చేసుకోవడం, తదితర కారణాలతో రేషన్ తీసుకోవటం మరిచిపోయేవారు. దీంతో రేషన్ దుకాణాలకు వెళ్లని వారి సరుకులు మిగిలి పోయేవి. మిగిలిపోయిన రేషన్ సరుకులు పక్కదారి పడుతున్నట్లు సర్కార్ గుర్తించింది. నల్లబజార్‌కు తరలుతోన్న రేషన్ బియ్యాన్ని అరికట్టేందుకు జిల్లాలో ఈ-పాస్ విధానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో అసలు కార్డులు, బోగస్ కార్డుల జాబితా సులభంగా బయటపడుతున్నాయి. ప్రస్తుతం అమలవుతున్న ఈ-పాస్ విధానం డీలర్లకు మింగుడు పడటం లేదు. తమకు గిట్టుబాటు కావటం లేదని వాపోతున్నారు.

18 శాతం మిగులుతున్న బియ్యం..

ప్రస్తుతం అమలవుతున్న ఈ-పాస్ విధానంతో జిల్లాలో రేషన్ 18 శాతం బియ్యం మిగిలిపోతున్నాయి. జిల్లాలో మొత్తం 918 రేషన్ షాపులు ఉండగా 5,18,217 రేషన్ కార్డులు ఉన్నాయి. అందులో పట్టణ ప్రాంతంలో 1,85,102 కార్డులు ఉండగా గ్రామీణ ప్రాంతంలో 3,33,113 ఉన్నాయి. ఇందులో 20 నుంచి 30 శాతం బోగస్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గత నెల గ్రామీణ ప్రాంతానికి 7,228 టన్నుల బియ్యం కేటాయించగా 6,370 టన్నులు పంపిణీ చేశారు. 821 టన్నుల బియ్యం మిగిలింది. అలాగే పట్టణ ప్రాంతానికి 8310 టన్నుల బియ్యం కేటాయించగా 2600 టన్నులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 636 టన్నుల బియ్యం మిగిలింది. పట్టణ, గ్రామీణ ప్రాంతంలో కలుపుకుని మొత్తం గత నెల 1457 టన్నుల బియ్యం మిగిలింది.

విజయవంతంగా ఈ-పాస్ అమలు..


డీఎస్‌వో గౌరీ శంకర్

జిల్లాలో ఈ-పాస్ విధానం విజయవంతంగా అమలవుతుంది. గత నెల 18 శాతం బియ్యం నిల్వలు మిగిలాయి. మొదటి విడత అర్బన్, రెండో విడతగా రూరల్‌లో ఈ పాస్ విధానాన్ని అమలు చేశాం. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటున్నాం.

పేదరిక నిర్మూలనే ధ్యేయం

- ఆదాయంలో సంక్షేమానికి సింహభాగం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠం
- రాష్ట్ర ఆదాయంలో 21 శాతం వృద్ధి రేటు
- కోటి ఎకరాలకు నీరందించటమే లక్ష్యం
- 93 లక్షల మందికి బతుకమ్మ చీరలు
- డిప్యూటీ సీఎం మహమూద్ అలీ



పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం మహమూద్ అలీ

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్: పేదరిక నిర్మూలనే ధ్యేయమని డిప్యూటీ సీఎం మహమూద్ అలీ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. ప్రజలకు కనీస జవన భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు కనీస భద్రతను కల్పించేందుకు సంక్షేమ రంగానికి రాష్ట్ర ఆదాయంలో సింహభాగం వెచ్చిన్నామని 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం ఆదాయ వృద్ధిరేటుతో తెలంగాణ దేశంలోనే అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న పారదర్శక విధానాల వల్ల, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ వల్ల ఈ ఫలితం వచ్చిందని చెప్పారు. అందరికి విద్య అందించాలనే రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం 522 గురుకులాలను నెలకొల్పటం జరిగిందని తెలిపారు. కల్తీ విత్తనాలతో రైతాంగం నష్టపోకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మార్కెట్లో రైతులు పంట నిల్వ చేసుకునేందుకు 22.5 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యం కలిగిన గోదాంలు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని వివరించారు. రైతులు అనుభవిస్తున్న కష్టాలను దూరం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శవంతమైన పథకాన్ని వచ్చే సంవత్సరం ప్రవేశ పెట్టేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సంవత్సరంలో రెండు పంటల కోసం ఎకరానికి రూ. 8 వేల చొప్పున రాష్ట్రంలోని ప్రతీ రైతుకు వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వమే పెట్టుబడి పెట్టేందుకు సిద్దంగా ఉందని తెలిపారు. వ్యవసాయ రంగానికి పగటి పూట 9 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు, రాబోయే రోజుల్లో తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా వెలుగొందేందుకు అవకాశముందని చెప్పారు. తెలంగాణకు జీవన రేఖలుగా ఉన్న గొలుసు కట్టు చెరువులను పునరుద్ధరించేందుకు మిషన్ కాకతీయ పథకాన్ని అమలు చేస్తున్నట్లు, మొత్తం 46,500 చెరువుల్లో ఇప్పటికి 20 వేల చెరువులను పునరుద్ధరించటం జరిగిందని చెప్పారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నీరందించడం లక్ష్యంగా సంవత్సరానికి రూ. 25 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ నీటి పారుదల రంగానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. భూమి రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల అనేక వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. చిన్న చిన్న సమస్యల కోసం రైతులు రెవరెన్యూ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వస్తుందని, నిజాం కాలం నుంచి అనుసరించిన భూమి రికార్డుల పద్దతి తెలంగాణ పరిస్థితులకు అనుగుణమైందని, ఈ పద్దతిని ఉమ్మడి రాష్ట్రంలో ధ్వంసం చేశారని తెలిపారు. ఒక సమగ్రమైన భూ రికార్డుల విధానాన్ని ఇప్పటి అవసరాలకు తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుందని తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తునా భూముల సర్వే చేపట్టిందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నడుం బిగించిందని తెలిపారు. గొల్ల, కురుమ, యాదవులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 లక్షల గొర్రెలను 57 వేల కుంటుబాలకు అందించటం జరిగిందని తెలిపారు. చేపల పెంపకాన్ని ఒక పరిశ్రమ స్థాయికి చేర్చేందుకు సమగ్ర చర్యలను తీసుకుంటుందని తెలిపారు. చేనేత, పవర్‌లూమ్ కార్మికులను ఆదుకుంటుందని తెలిపారు. చేనేత కార్మికులకు అవసరమైన నూలుతో పాటు అద్దకానికి అవసరమైన రసాయనాలను 50 శాతం సబ్సిడితో అందిస్తున్నట్లు చెప్పారు. బతుకమ్మ పండగకు రేషన్ కార్డు ఉన్న 93 లక్షల మందికి చేనేత చీరలను అందివ్వబోతున్నట్లు తెలిపారు. వరంగల్‌లో అతిపెద్ద టెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్లలో అపరెల్ పార్కు నిర్మాణాలకు కొద్దిరోజుల్లోనే ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని స్పష్టం చేశారు. నాయి బ్రాహ్మణులకు ఒక్కొరికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించే పథకాన్ని ప్రవేశ పెట్టబోతున్నట్లు తెలిపారు. రజకులకు బట్టలు శుభ్రం చేసేందుకు అధునాతన యంత్రాలను అందించేందుకు సన్నద్దమైనట్లు తెలిపారు. జిల్లాలో 328 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమల స్థాపనకై 623 అనుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మూడు మెగా పరిశ్రమలు రూ. 1280.22 కోట్ల పెట్టుబడితో 1850 మందికి ఉపాధి లక్ష్యంతో స్థాపించటం జరిగిందని తెలిపారు. గ్రీన్ ఫార్మసిటీ, ఇతర పారిశ్రామిక సంస్థల ఏర్పాటు కోసం 7,939 ఎకరాల భూమిని జిల్లాలో అందుబాటులో ఉంచటం జరిగిందని చెప్పారు. అంబేద్కర్ ఓవర్సీస్ నిధి స్కాలర్‌షిప్ పథకం కింద జిల్లాలో 44 మంది విద్యార్థులకు రూ. 3.32 కోట్లు ఉన్నత విద్యకోసం మంజూరు చేయటం జరిగిదని వివరించారు. జిల్లాను గుడుంబ రహిత జిల్లాగా రూపొందించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. దీనిలో భాగంగా గుడుంబా తయారీ, అమ్మకాలు వృత్తిగా ఏర్పరచుకొని ప్రస్తుతం భృతిని కోల్పోయిన 335 మందికి ఒక్కొక్కరికి రెండు లక్షల ఆర్థిక సహాయంతో పాటు పునరావాసం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులకు మంజూరు చస్తున్న సబ్సిడీలను నేరుగా (డీబీటీ) వారికే అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాను పైలట్ ప్రాజెక్టు కింద ఎన్నుకోగా ఇప్పటి వరకు 204 ఈ పాస్ యంత్రాలను ఎరువుల దుకాణాల యజమానులకు అందించి విక్రయించటం జరుతుందని తెలిపారు. రైతుల సమగ్ర సర్వే కింద జిల్లాలో 197,719 మంది రైతులకు గాను ఇప్పటి వరకు 90 శాతం అనగా 1,77169 మంది రైతుల భూములపై సమగ్ర సర్వే నిర్వహించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీ కింద మూడు, నాల్గు విడతల కింద సుమారు 499 కోట్ల రూపాయలను 1,99,672 మంది రైతుల ఖాతాల్లో జమ చేయటం జరిగిందని తెలిపారు. వంద శాతం పన్నులు వసూలు చేయబడిన 40 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి సుమారు రూ.3.61 కోట్లు ఫర్మామెన్స్ గ్రాంట్ విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఈ సారి కొత్తగా కడ్తాల, కొందుర్గు మండలంలో రెండు కేజీబీవీలను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. 238 ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారత కింద 826 మహిళా సంఘాలకు రూ.29 కోట్లు బ్యాంకు లింకేజి ద్వారా అందించినట్లు వివరించారు. స్వయం ఉపాధి కింద స్వయం సహాయ సంఘాల సభ్యులకు రూ.78 లక్షలు బ్యాంకుల ద్వారా ఇప్పించినట్లు తెలిపారు. వెబ్‌ల్యాండ్ ద్వారా పహాణీల్లోని లోపాలను సరిచేసే ప్రక్రియ జిల్లాలో యుద్ధ ప్రాదిపదికన జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాలో ఆపద్బాంధవు పథకం కింద 263 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున కోటి 31 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. రానున్న రబీ సీజన్‌లో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, సైబరాబాద్ పోలీసు కమీషనర్ సందీప్ శాండీల్య, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ' మేడ్చల్



హోంమంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న కలెక్టర్ ఎం.వి. రెడ్డి

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్ జిల్లా ప్రతినిధి): జిల్లా యంత్రాంగం సంపూర్ణ పారిశుధ్యం దిశగా అడుగులు వేస్తోంది. స్వచ్ఛ భారత్ మిషన్ అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంది. జిల్లాలో 100 శాతం మరుగదొడ్లను నిర్మించడంతో మంగళవారం ప్రభుత్వం జిల్లాను స్వచ్ఛ 'మేడ్చల్'గా ప్రకటించింది. స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో హోంమంత్రి నాయిని నర్సింహా రెడ్డి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ అభియాన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సంకల్పించింది. ఒక్కో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12వేల వరకు మంజూరు చేసింది. జిల్లా యంత్రాంగం గ్రామీణ ప్రాంతాల్లో పల్లెల్లో ఇంటింటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంది. కొత్తగా ఏర్పడిన జిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా రూపుదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించింది. స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా జిల్లా పంచాయతీశాఖ, డీఆర్‌డీఏ, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలు మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఆగస్టు 15 నాటికి 100శాతం వోడీఎఫ్ జిల్లాగా ప్రకటించేందుకు వీలుగా అధికారులు కృషి చేశారు. అనుకున్న సమయానికి లక్ష్యాన్ని చేరుకున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, స్వచ్ఛందసంస్థల సహకారంతో ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు.

జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలి

- జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



పతాకావిష్కరణ అనంతరం వందన సమర్పణ చేస్తున చైర్‌పర్సన్

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలను నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశం గర్వించే స్థాయిలో తెలంగాణ అభివృద్ధి జరుగుతోందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందరికి చేరుతున్నాయిని తెలిపారు. అమ్మ ఒడి, కేసీఆర్ కిట్ పథకం పేద మహిళలకు దేవుడిచ్చిన వరంలా మారిందన్నారు. కులవృత్తులకు ప్రోత్సాహం అందుతోందని, మహిళా సాధికారత కింద 826 మహిళా సంఘాలకు రూ.29 కోట్లు బ్యాంకు లింకేజి కింద రుణాలను అందించామని అన్నారు.

జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

జిల్లా అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని జేసి సుందర్ అబ్నార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ వద్ద ఉదయం 7.45 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనరంతం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, సీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ప్రవేశ పెడుతున్న పథకాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ప్రభత్వం ముందుకు సాగుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంపై..

గాంధీభవన్‌లోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంపై మువ్వన్నల జెండా రెపరెపలాండింది. డీసీసీ అధ్యక్షుడు క్యామె మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహనీయులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ డి.రాంరెడ్డి, నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం.. సిబ్బంది నిర్లక్ష్యంతో జెండాకు అవమానం జరిగింది. పైకి వెళ్లి ఎగరాల్సిన జెండా ముడి వీడక ఎగరలేదు. అక్కడే ఉన్న అధికారులు స్పందించి దిక్కుతోచని స్థితిలో ఓ విద్యార్థిని జెండా కర్రపైకి ఎక్కించారు. ఆ విద్యార్థి జెండాకు అడ్డు తగిలిన ముడిని విడదీయడంతో జెండా రెపరెపలాడింది. ఈ సంఘటన కొందుర్గు మండల కేంద్రంలోని అంగన్‌వాడి - 1 కేంద్రం ముందు మంగళవారం జరిగింది. ఇది గమనించిన ప్రజలు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి ముక్కున వేలేసుకున్నారు. - కొందుర్గు

